


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

24 to 30 ఏప్రిల్ 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 12 | పేజీలు :6





## సమష్టి కృషితో
# అభివృద్ధికి బాటలు



వార్త 6 వ పేజీలో

జూన్ నుండి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
ఏయూ వ్యవస్థాపక వేడుకల్లో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి
పలు విభాగాల్లో ఘనంగా వేడుకలు

## ఏయూను సందర్శించిన అమెరికా రాయబార కార్యాలయం అధికారి



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయంను యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా రాయబార కార్యాలయం యెక్క రీజనల్ పబ్లిక్ ఎంగేజ్ మెంట్ స్పెషలిస్ట్ మార్క్ భారెల్ ఏప్రిల్ 26 సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం వీసీ ప్రసాదరెడ్డి ఏయూ ప్రగతిని పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. అనంతరం మార్క్ భారెల్ ను సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ఈకార్యక్రమంలో ఏయూ పాలకమండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా సక్సెస్

వార్త 2వ పేజీలో






■ వైఎస్ఆర్సీపీ జాబ్ మేళాలో లక్ష్యానికి మించి కొలువులు ■ రెండు రోజుల్లో 22,217 మందికి ఉద్యోగాలు ■ రూ.12.5 లక్షల ప్యాకేజీ అందించిన పల్సస్ గ్రూప్ ■ రూ.12 లక్షల వార్షిక ప్యాకేజీకి మరో ఇద్దరు ■ ఆనందోత్సాహాల నడుమ ఉత్తరాంధ్ర యువత

## ఎంబీఏ విద్యార్థికి
# రూ.15 లక్షల ప్యాకేజి

### హైదరాబాద్ క్యాప్జెమినీలో ఉద్యోగం
### అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్ , ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంబీఏ సీనియర్ విద్యార్థి శిష్టి వెంకటేష్ హైదరాబాద్ క్యాప్జెమినీలో రూ.15 లక్షలు వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. 2020-22 ఏయూ, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఎంబీఏ చదువుతున్న వెంకటేష్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన వెంకటేష్ ఏయూ లుక్స్‌తో మాట్లాడుతూ తనకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఎంబీఏ హెచ్ఓడీ ఆచార్య విశ్వనాథం, ఆచార్య జాలాది రవి, తదితర ఆచార్యులు ఎంతో సహకారం అందించారన్నారు. ఎప్పటికప్పుడు నాకు వివిధ సలహాలు, సూచనలు ఇచ్చేవారని, పాఠ్యాంశాల బోధన ఎంతో విపులంగా వివరించేవారని తెలిపారు. అదే విధంగా ఇటీవల నిర్వహించిన ఇన్సెంటివ్ ప్రోగ్రాం, ఇంక్యుబేషన్ ప్రోగ్రాం, వివిధ సెమినార్‌లలో పాల్గొనడం క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంతగానో ఉపయోగ పడ్డాయన్నారు.

**రా(ఆర్ఏడబ్ల్యూ)లో ఎంపిక :**

దేశంలో ప్రముఖ పరిశోధన సంస్థ రాలో ఇంటిలిజెన్స్ బ్యూరో(ఐబి) విభాగం నిర్వహించిన పరీక్షలో కూడా తరువాయి 2వపేజీలో









## కొలువుల ప్రభంజనం

▶▶ మొదటి పేజీ తరువాయి

**ఏయూ న్యూస్, ఏప్రిల్:** విశాఖపట్నంలో వైఎస్సార్సీపీ ఆధ్వ ర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలమేరకు ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏప్రిల్, 23,24తేదీల్లో నిర్వహించిన వైఎస్సార్ మెగా జాబ్ మేళా లక్ష్యానికి విజయం సాధించింది. రెండు రోజు ల్లో ఏకంగా 22,217 మందికి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించి రికార్డు సృష్టించింది. ఉద్యోగాలకు ఎంపికైన వారిలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉండడం గొప్ప విషయం. కోవిడ్ ప్రభావం తో ఉపాధి అవకాశాలు సన్నగిల్లడంతో, వైఎస్సార్ మెగా జాబ్ మేళా నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపింది. మొదటి రోజు జాబ్ మేళాలో 13,363 మందికి ఉద్యోగా లు లభించగా, రెండవ రోజు 8554 మందికి ఉద్యోగాలు లభించాయి. మొదటి రోజు రూ 12 లక్షల వార్షిక ప్యాకేజీతో ముంబాయి కి చెందిన హ్యాపీయెస్ట్ మైండ్స్ సంస్థ శ్రీనివాస్ అనే యువకుడికి ఎంపిక చేయగా, రూ 10 లక్షల వార్షిక ప్యాకేజీతో హెచ్ సీఎల్ కంపెనీ మరికొందరికి ఉద్యోగం కల్పించింది. రెండవ రోజు పల్సస్ గ్రూపుకు చెందిన ఓమిక్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కళ్యాణ్ అనే యువకుడికి రూ 12.5 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపిక చేసుకుంది. అతనితో పాటు అభినవ్ శర్మ, మౌనికలను రూ12 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపిక చేయడం విశేషం. మొదటి 15 వేల వరకు ఉద్యోగాలు ఇచ్చే లక్ష్యంతో ప్రారం భించిన జాబ్ మేళా ఏకంగా 22,217 మందికి ఉద్యోగాలు కల్పించింది. సీఎం జగన్ పిలుపు మేరకు అనేక కంపెనీలు తమ వంతు సామాజిక బాధ్యతగా పలువురు దివ్యాంగులకు, అనాధలకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాయి. రెండవరోజు వైఎస్సార్ జాబ్ మేళా ముగింపు సభలో ఎంపికైన అభ్యర్థు లకు ఉద్దేశించి రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి మాట్లాడుతూ వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అభ్య ర్థులు, నిబద్ధత, సమయస్ఫూర్తి, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, భవిష్యత్ లో కంపెనీలు, పరిశ్రమలు స్థాపించి మరెందరికో ఉద్యోగ అవకా శాలు కల్పించాలని కోరారు. అనం తరం ఎంపికైన అభ్యర్థులకు నియా మక పత్రాలు అందజేస్తూ వారికి అభినందనలు తెలియజేశారు. సామాజిక బాధ్యతగా దివ్యాంగులకు, అనాధలకు ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆయా కంపెనీలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని భరోసా కల్పిం చారు. ఉద్యోగాలు సాధించిన యువ త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఉద్యోగాలు పొందిన పలువురు మాట్లాడుతూ ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో ఎంఎల్సీలు, వంశీ, వరుదు కళ్యాణి, ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, మిలీనియం శ్రీధర్ రెడ్డి, పలు కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు. అంతకు ముందు జాబ్ మేళా ప్రాంగణాన్ని పరిశీలించిన విజయసాయి రెడ్డి వేర్వేరు బ్లాకులలో వివిధ కంపెనీలు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు, ఎంపిక ప్రక్రియ పరిశీలించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులతో ముచ్చటించారు.

## జాబ్ మేళా నిర్వహించడం ఆనందంగా ఉంది



పేరు : సీహెచ్. ఉమా మహేష్
ఊరు : విశాఖపట్నం

వైఎస్ఆర్ సీపీ నిర్వహించిన జాబ్ మేళాలో హ్యూమేటీ సంస్థలో ఉద్యోగం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. నేను చాలా ఇంటర్వ్యూలకు వెళ్లినప్పటికీ ఉద్యోగం రావడం ఎంతో ఇబ్బంది కరంగామారింది. ఆంధ్రా యూనివర్సిటీలో నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలో ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నాను. కష్టపడి పనిచేసి సంస్థకు మంచి పేరు తీసుకు వస్తాను. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి వారికి నా హృదయ పూర్వక అభినందనలు

## యువత ఆశయాలకు అనుగుణంగా జాబ్ మేళా



పేరు : ఎల్. సరేంద్ర, ఊరు : విశాఖపట్నం

వైఎస్ఆర్ సీపీ నిర్వహించిన జాబ్ మేళా యువత ఆశయాలకు అనుగుణంగా ఉంది. నాలాంటి నిరుద్యోగులు ఎందరికో ఉపాధి కల్పించింది. ప్రస్తుతం మా కుటుంబ పరిస్థితుల్లో ఈ ఉద్యోగం నాకు ఎంతో అవసరం. జాబ్‌మేళా ఇంటర్వ్యూలో నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌లో నాకు ఉద్యోగం లభించింది. గతంలో కూడా చాలా ఇంటర్వ్యూలకు వెళ్లినప్పటికీ సరైన అవగాహన లేక ఉద్యోగం సంపాదించ లేకపోయాను. ఏయూలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో నాకు ఉద్యోగం రావడం ఎంతో ఆనందంగా ఉంది.

## ఈ ఉద్యోగం నాకు ఎంతో అవసరం




పెరు : ఎం.లతా మాధురి
ఊరు : విశాఖపట్నం

వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో, ఏయూలో నిర్వహించిన జాబ్ మేళాలో నాకు ఆల్ హేండ్స్ గ్లోబల్ సంస్థలో నాకు ఉద్యోగం లభించింది. ప్రస్తుతం నాకు ఈ ఉద్యోగం రావడం చాలా అవసరం. ఈ సంస్థలో పనిచేసి, ఉన్నత స్థానాన్ని అధిరోహించాలన్నదే నా ఆకాంక్ష. నా శక్తి వంచన లేకుండా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాను. ఈ అవకాశం ఇచ్చిన జగన్ అన్నకు, విజయ సాయిరెడ్డి గారిని, వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి గారికి నా కృతజ్ఞతలు.




ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ సినియర్ ఎంపీఇడి విద్యార్థులను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్ పాల్గొన్నారు.

# ఎంబీఏ విద్యార్థికి రూ.15 లక్షల ప్యాకేజి

▶▶ మొదటి పేజీ తరువాయి

ఉత్తీర్ణత సాధించానన్నారు. నాలుగు రౌండ్ల మౌఖిక పరీక్షలు చెన్నైలో జరిగాయని తెలిపారు. ఫలితాల గురించి ఎదురు చూస్తున్నానన్నారు. 2020 ఏపీ ఐసెట్‌లో 8వ ర్యాంకు సాధించాడు. 200 మార్కులకు గాను 143.90 మార్కులు సాధించారు. ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంబీఏ విభాగంలో సీటు సంపాదించానన్నారు. తరగతులకు హాజరవుతూనే ఏయూలో ఉన్న డాక్టర్ వి.ఎస్.కృష్ణ లైబ్రరీలో పుస్తకాలు చదివే వాడినన్నారు. ఈ లైబ్రెరీ తనకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు.

### కుటుంబ నేపథ్యం

పేరు : శిష్టి వెంకటేష్
చదువు : ఎంబీఏ(ఆంధ్రాయూనివర్సిటీ)
తండ్రి : శిష్టి పైడిరాజు, ప్రధానోపాధ్యాయుడు, రాజాం మండలం, బొద్దాం ప్రాథమిక పాఠశాల
తల్లి : శిష్టి అలివేలు గృహిణి

నచ్చిన రంగంలో చదివి ఉన్నతోద్యోగం సాధించాలన్నదే ధ్యేయంగా చదివాను. నా ఆశలకు తగ్గట్లు ఏయూ క్యాంపస్ ఇంటర్వ్యూలో క్యాప్‌జెమ్మీ సంస్థలో ఏడాదికి రూ. 15లక్షల వేతనంతో ఉద్యోగం సంపాదించాను. నా తల్లిదండ్రులు ఎంతగానో ఆనందించారు. పేర్కొన్నారు. నచ్చిన రంగంలో ఇష్టంతో చదవాలి. సమయాన్ని వృథా చేయకుండా వీలైనంత వరకూ లైబ్రరీలో పుస్తకాలు చదవాలి. నా జూనియర్ విద్యార్థులకు ఎటువంటి సహకారం కావలసినా అందుబాటులో ఉంటాను.






## ఏయూలో చదవడం గర్వకారణం

బి. బ్రాహ్మణయ్య ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్(ఎ) 1955-59 మొదటి బ్యాచ్ సివిల్ ఇంజనీరింగ్ గాడ్యుయే షన్ పూర్తి శారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో పి.డబ్ల్యు.డిలో ఉద్యోగంలో చేరారు. అక్కడ 35 సంవత్సరాల ప్రస్థానం లో నాగార్జున సాగర్ డ్యామ్ ప్రాజెక్టులో జూనియర్ ఇంజినీర్ నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వరకూ పనిచేశారు. ప్రధాన ఆనకట్ట ఎడమ, కుడి డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు పూర్తి చేశారు. అనంతరం ఏలేరు ప్రాజెక్టులోనూ, విశాఖ జిల్లా నర్సీపట్నంలో సూపరింటెండెంట్ ఇంజినీరుగా కూడా పనిచేశారు. హంద్రినీవ, సుజల స్రవంతి వంటి ప్రాజక్టులలో పనిచేసి, పదవీ విరమణ తరువాత దిగువ తాపీ నది ప్రాజెక్టుకు సలహాదారుడిగా బాధ్యతలు చేపట్టాను. మహరాష్ట్రలో ఎన్టపిసీ, పులించింతల ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టులలో కూడా 2017 వరకూ పనిచేశారు. 83 ఏళ్ల వయసులో పూర్తి స్థాయిలో విశ్రాంతి పొందుతున్నారు. బ్రాహ్మణయ్య రాష్ట్రంలో నీటిపారుదల అభివృద్ధిపై పుస్తకం రాశారు.



బి. బ్రాహ్మణయ్యం

### 2014లో ఏయూ అల్మునిలో చేరిక

బ్రాహ్మణయ్య ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థి అయినందున ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఏదో ఒకటి చేయాలన్న ఉద్దేశంతో ప్రతి నెల ఆయన పెంఛన్‌లో నుండి రూ.500లు విరాళంగా ఇస్తున్నారు. అల్ముని అసోసియేషన్ కు సలహాదారుగా ఉంటూ నూతనం రూ.3.1 కోట్లతో నిర్మిస్తున్న హాస్టల్ భవనాన్ని సందర్శించారు. హాస్టల్ భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలను, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పూర్వ విద్యార్థులు ఐకమత్యంగా ఉండాలనే ఉద్దేశంతో అవగా హన కల్పిస్తూ కొత్త సభ్యులను జాయిన్ చేసే విధంగా కృషి చేస్తున్నారు. కన్న తల్లిదండ్రులను, పుట్టిన ఊరును, చదువుకున్న సంస్థను ఎప్పుడు మరచి పోకూడదు. ఈ మూడింటికి మనకు తొచిన సహాయ సహకారాలు అందించాలి.

# విశాఖలో జాబ్‌మేళా గ్రాండ్ సక్సెస్



- 2 రోజుల్లో 22వేలకు పైగా ఉద్యోగాలు
- గరిష్ట వార్షిక వేతనం రూ.12.50 లక్షలు
- రూ.10 లక్షల వార్షిక వేతనాలతో పలువురు
- కనీస వేతనాలు నెలకు రూ.15 వేలు
- శ్రీ వి.విజయసాయిరెడ్డి ప్రకటన
- మరో 1402 మందికి రెండో విడత ఇంటర్వ్యూలు
- ఆయా కంపెనీ నియమానుసారం నిర్వహణ
- వారి ఎంపిక తర్వాత ఇంకా పెరగనున్న ఉద్యోగాలు
- ఎంపిక కాని వారు నిరుత్సాహం చెందొద్దు
- వారికి స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ
- భవిష్యత్తులో మరిన్ని జాబ్‌మేళాలు
- ప్రెస్‌మీట్‌లో శ్రీ విజయసాయిరెడ్డి వెల్లడి

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఉద్యోగ అవకాశాలు పొందిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు. చాలా సంతోషంగా ఉంది. ఇది ఒక పర్వదినంగా నేను భావిస్తున్నాను. మీ అందరి ముఖాల్లో సంతోషం సీఎం గారికి కూడా ఎంతో సంతోషదాయకం. ప్రతి ఒక్క కుటుంబంలో విజ్ఞానజ్యోతుల వెలుగు కోసం ఆయన ఆరాటపడుతున్నారు. కృషి చేస్తున్నారు. అందులో భాగంగా అమలు చేస్తున్న అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాలు యువతకు ఒక వరంగా మారాయనడంలో సందేహం లేదు. సీఎంగారి ఆశయాలకు అనుగుణంగా మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున సామాజిక బాధ్యతగా కార్పొరేట్ కంపెనీలకు యువతకు కనెక్ట్ చేసే విధంగా జాబ్‌మేళాలు నిర్వహిస్తోంది.

**జాబ్‌మేళా సక్సెస్:** ఇక్కడ జరిగిన రెండు రోజుల జాబ్‌మేళా సక్సెస్ అయింది. ఇక్కడ అత్యధికంగా 15 వేల ఉద్యోగాలు ఇవ్వగలం అనుకున్నాం. కానీ అంత కంటే ఎక్కువే వచ్చాయి. యువత నుంచి వచ్చిన స్పందన, పరిశ్రమల నుంచి వచ్చిన ప్రోత్సాహం ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. ఏప్రిల్ 23న 13,663 ఉద్యోగాలు రాగా, 24 సాయంత్రం వరకు 8,554 ఉద్యోగాలు వచ్చాయి. ఇంకా కొన్ని ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. అయితే ఇప్పటి వరకు రెండు రోజులు కలిపి మొత్తం 22,217 ఉద్యోగాలు యువతకు ఇచ్చి, రికార్డు సాధించాం. గరిష్ట వార్షిక వేతనం రూ. 12.50 లక్షలు కాగా, కనీస వేతనం నెలకు ఎక్కడా రూ. 15వేలకు తగ్గలేదు. అలాగే వార్షిక వేతనం రూ. 10 లక్షలు కూడా చాలా మందికి రానుంది.

**మీరు మరింత ఎదగాలి:** విద్యార్థులకు ఒక విషయం మనవి. ఇప్పటి వం-కు మీరు విద్యార్థులు. ఉద్యోగం వచ్చిన తర్వాత మీ జీవితాలు మారబోతున్నాయి. మీరు భవిష్యతులో ఇంకా ఇంకా ఎదగాలి. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. ఎందరికో ఉద్యోగాలు ఇవ్వాలి. మీ ప్రస్థానంలో సవాళ్లు ఎదురవుతాయి. అయితే ఎక్కడైనా మీ వృత్తి ధర్మం మర్చిపోవద్దు. సమస్యలు, సవాళ్లు చూసి బెదిరిపోవద్దు. కళాశాలల్లో మీరు ఆర్జించిన విజ్ఞానం వాస్తవిక జీవితంలో ఎలా ఉపయోగించుకోవాలి అన్నది గుర్తించండి. మీకు నిబద్ధత ఉండాలి. అలాగే శక్తి సామర్థ్యాలు ప్రదర్శించాలి. సమస్య నుంచి గట్టెక్కడానికి సమయస్ఫూర్తి, పాజిటివ్‌నెస్, శ్రద్ధ, ఏకాగ్రత ఉంటే ఊహించని విజయాలు సాధిస్తారు.

**నైతికత. విలువలు:** యువతను ప్రోత్సహించాలని అందరూ భావిస్తారు. మీరు అభివృద్ధి చెందినప్పుడు పెద్దలు ఎంతో గర్వపడతారు. మీ నైతికత, విలువలే మిమ్మల్ని ఎదిగేలా చేస్తాయి. అప్పుడే అవధులు లేని అవకాశాలు వస్తాయి.

విద్యార్థి దశ నుంచి బిందువులా మొదలయ్యే మీ ప్రస్థానం, భవిష్యత్తులో ఒక సెలయేరులా మారాలి. ఆ దిశలో మీరు ఎదగాలి. ఒక వ్యక్తిగా ప్రారంభమైన మీ పయనం, ఒక వ్యవస్థను ఏర్పాటు చేసేలా కొనసాగాలి. ఇవాళ అగ్రస్థానంలో ఉన్న సంస్థలన్నీ ఒకనాడు ఒక సాధారణ ఉద్యోగ స్థాయి నుంచే ఎదిగాయి. మీరు కూడా అలాగే ఎదగాలి.. అది మీ చేతుల్లోనే ఉందన్న విషయం మర్చిపోకండి.

**మహిళా ఆర్థిక స్వావలంబన:** జాబ్ మేళాలో ఎక్కువగా యువతులకే ఉద్యోగాలు రావడం అనేది చాలా సంతోషం. మహిళలకు ఆర్థిక స్వావలంబన రావాలి. ఆర్థికంగా వారికి పట్టు రావాలి. అప్పుడే మీకు కుటుంబంలో, సమాజంలో బలాన్ని పెంచుతుంది. ఇంకా దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించాం. అలాగే అనాథలకూ ఉద్యోగాలు కల్పించాం. అందుకు ఎంతో సంతోషం కలుగుతోంది. ఇవాళ మీకు వచ్చిన ఈ అవకాశం మీ తల్లిదండ్రుల ఆశీర్వాద బలం. కాబట్టి మీ ఆనందాన్ని వారితో పంచుకోండి. వారు మరింత గర్వించేలా మీరు ఎదగాలి.

**నిరుత్సాహం వద్దు:** ఇక్కడ ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగాలకు ఎంపిక కాని వారు నిరుత్సాహపడొద్దు. మీకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇస్తాము. దానికి మీరు హాజరై నైపుణ్యం పెంచుకోండి. భవిష్యత్తులో నిర్వహించే జాబ్‌మేళాలో మీకు తప్పనిసరిగా అవకాశం లభిస్తుంది.

**మరో 1402 మంది:** 22,217 ఉద్యోగాలు కాకుండా, ఒక 1402 మందిని కొన్ని ఐటీ కంపెనీలు, వారి వారి నిబంధనల ప్రకారం రెండో విడత ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అప్పుడు వారిలో ఎంత మంది ఎంపిక అవుతారో.. వారికి కూడా అభినందనలు. అప్పుడు మొత్తం ఉద్యోగాలు 23 వేలు కూడా దాటొచ్చు.

**అందరికీ ధన్యవాదాలు:** ఈ కార్యక్రమంలో సహకారం ఇచ్చిన ఏయూ వీసీ స్టీఫెన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి వైయస్సార్‌సీపీ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇక్కడికి 208 కంపెనీలు వచ్చాయి. వాటి యాజమాన్యాలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఒకదాని అధిపతి ద్వారా అందించడానికి ఏప్రిల్, 2022 నుండి ప్రారంభించి, ప్రతి నెలా ఒక ఉపన్యాసంతో ఏడాది పొడవునా లెక్చర్ సిరీస్‌ను నిర్వహిస్తోంది. ఈ లెక్చర్ సిరీస్‌లో మొదటి ఉపన్యాసం అనే అంశంపై బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ గోవిందన్ రంగ రాజన్ ప్రసంగిస్తారు. అకడమిక్ బెస్ట్ ప్రాక్టీసెస్ : కొన్ని కేస్ స్టడీస్, 27 ఏప్రిల్, 2022 న ఉదయం 10:30 గంటలకు. ఉపన్యాసం ట్విట్టర్ హ్యాండిల్ మరియు యూట్యూబ్ ఛానెల్‌లో ప్రత్యక్షప్రసార వెబ్‌కాస్ట్ చేయబడుతుంది. దీనికి సంబంధించి, సెక్రటరీ, లేఖ ఇ-ఆహ్వానంతో జతచేయబడింది, దీన్ని మీ సంస్థలోని అధ్యాపకులు మరియు విద్యార్థులందరి దృష్టికి తీసుకురావాలని మరియు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం చేరమని వారిని ప్రోత్సహించమని అభ్యర్థించారు.

# విజయం ఒక నిరంతర ప్రయాణంగా మారాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** విజయం ఒక నిరంతర ప్రయాణంగా మారాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ టిఎల్ఎన్ సభా మందిరంలో నిర్వహించిన సైన్స్ కళాశాల విద్యార్థుల సక్సెస్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. సైన్స్ కళాశాలకు చెందిన 570 కి పైగా విద్యార్థులు భారీ వేతనాలతో ఉద్యోగాలను సాధించడం తనకు అమితమైన ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విజయానికి అంతిమం అంటూ ఉండదని, దీనిని మీ జీవినంలో అంతర్భాగంగా మార్చుకోవాలన్నారు. విద్యార్థి దశనుంచి ఉద్యోగిగా మారుతున్న తరుణంగా పనిచేసేసంస్థలో తీవ్రమైన పోటీతత్వం, ఉన్నత లక్ష్యాలు నిరంతరం మిమ్మల్ని పలకరిస్తాయన్నారు. ఈ సామర్థ్యాలను పూర్తి స్థాయిలో చూపుతూ పనిచేయడం ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల కలలు, ఆకాంక్షలపై కోవిడ్ మహమ్మారి ఎటువంటి ప్రభావం చూపలేకపోయిందన్నారు. ఐటీ సంస్థలకు మించిన వేతనాలు ఏయూ విద్యార్థులకు అందించడం జరుగుతోందన్నారు.

విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను గుర్తించి ఉద్యోగ అవకాశాలను కల్పించిన సంస్థల యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా డిగ్రీ, పీ జీ పరీక్షలను నిర్ణీత సమయంలో పూర్తిచేసిన ఘనత ఏయూకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ప్లేస్‌మెంట్ అధికారి కె. బసవయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం సైన్స్ కళాశాల విద్యార్థులు వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి తో కేకు కటింగ్ చేయించి అభినందనలు తెలిపారు.



# ఏపీ ఐపీఆర్ ఛాంపియన్ క్విజ్ పోటీ అవార్డులు ప్రదానం

## హాజరైన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఏపీ ఐపీఆర్ ఛాంపియన్ షిప్ క్విజ్ పోటీలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రదానం చేశారు. ఐఐటి-ఐపిఆర్ చైర్, సెంటర్ ఫర్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆంధ్రా యూనివర్శిటీ ఏప్రిల్ 25న నిర్వహించారు. ప్రపంచ ఐపి దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని కళాశాల విద్యార్థుల కోసం ఏపీ స్టేట్ ఐపీఆర్ ఛాంపియన్స్ క్విజ్ పోటీని ఆన్‌లైన్‌లో నిర్వహించింది. క్విజ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని జిల్లాల నుండి 650 మందికి పైగా విద్యార్థులు నమోదు చేసుకున్నారు. విజేతలను ఏప్రిల్ 26న ప్రకటించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ సమక్షంలో విజేతలకు అవార్డులను అందజేశారు. డిపి. ఐఐటీ – ఐపీఆర్ చైర్ ప్రొఫెసర్ హెచ్ పురుషోత్తం. అవార్డుల విజేతలందరినీ అభినందించారు. మొత్తం అవార్డు మొత్తం రూ. 10,000 మరియు సర్టిఫికేట్. విజేతలందరూ ఆంధ్రా యూనివర్శిటీకి చెందినవారే. ఎం.ఫార్మసీకి చెందిన అంజలి( నిడదవోలు ) ప్రథమ బహుమతిని, ఎమ్మెస్సీ (మ్యాథ్స్)కు చెందిన మారం అనసూయ కుమారి ద్వితీయ, ఐదుగురు విద్యార్థులు తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఫార్మసీ నుండి సుకీర్తి నిమ్మకూరి, రేణు ప్రవంతి దొమ్మేటి, పుల్లా శిరీష, షాహిక్ భవన్, ఏయూ న్యాయ కళాశాల నుండి బాలబద్రుని నాగ సాత్విక్ ఉన్నారు.

# ఆచార్య రామకృష్ణకు జాతీయ రత్న విశిష్ట పురస్కారం




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమెటిక్స్ విభాగం ఆచార్యులు కెప్టెన్ రామకృష్ణకు జాతీయ రత్న ఉగాది విశిష్ట పురస్కారం వచ్చింది. దాసరి నారాయణ కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళ పరిషత్ ఉగాది ని పురస్కరించుకుని ఈ అవార్డు ప్రధానం చేసారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్యపి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆచార్య రామకృష్ణ ను అభినందించారు. రామకృష్ణ సేవలు అందించడంతోపాటు ఆంధ్రవిశ్వ కళా పరిషత్ గణిత విభాగంలో పేరొందిన ఆచార్యునిగా తన సేవలు ప్రశంసనీయంగా కొనియాడారు. వ్యవస్థాపక అధ్యక్షులు పి. ఎ భాస్కరరావు పాల్గొన్నారు.

# కట్టమంచి ఆలోచనలకు రూపం

# ఆంధ్రా యూనివర్సిటీ



**కట్టమంచి ఆలోచనలకు రూపం**

ఆంధ్రవిశ్వవిద్యాలయం 97వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటూ శతాబ్దం దిశగా అడుగులు వేస్తోంది. ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే ఉద్దేశంతో, విద్యను అందరికీ అందించాలనే ఆశయంతో కట్టమంచి రామ లింగారెడ్డి చేసిన పోరాట ఫలితంగా ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని 1926లో ప్రారంభిం చారు. ఆంధ్రవిశ్వవిశ్వకళాపరిషత్ ఎందరో మేధా వులను, మహానుభావులను అందించి దేశంలోనే ప్రత్యేకతను చాటుకుంటోంది.

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :**

"మనం పేదవాళ్లం కావచ్చు, బిచ్చ గాళ్లం కానవసరం లేదు" అనే నినాదంతో ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం కావా లని నాటి పాలకులతో కట్టమంచి రామలింగారెడ్డి పోరాటమే జరిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శాసన సభ్యునిగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చారు. చివరకు ఆయన పోరాట ఫలితంగా వర్సిటీ ఏర్పాటును నాటి పాలకులు అంగీకరించ డంతో ఏయూ ఆవిర్భావం సాకారం అయ్యింది. దీనితో వివిధ ప్రాంతాల ప్రజలు తమ వద్ద వర్సిటీని నెలకొల్పాలని కోరారు. దూరదృష్టి కలిగిన కట్టమంచి అన్ని వనరులు ఉన్నచోటే వర్సిటీ ఏర్పాటు చేయ డం సరైనదని భావించారు. విశాఖపట్నం లోని వాల్తేరులో ఆంధ్రుల మెట్టమెదటి విశ్వవిద్యాలయం ఆంధ్రవిశ్వకళాపరిషత్‌ను స్థాపించారు.

విశ్వవిద్యాలయం అభివృద్ధిలో భాగం గా ఆదర్శవంతమైన ఆచార్యులను ఆహ్వా నించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, సర్ సి.వి రామన్, సర్ శాంతి స్వరూప్, ఆచార్య చంద్రశేఖర్ వంటి వారిని వర్సిటీకి ఆహ్వా నించారు. వీరిని జాతీయ బహుమతి నిధిని ఏర్పాటు చేసి బహుమతులు అందజేసి గౌరవించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని విజయవాడ తాత్కాలిక కేంద్రంగా 1926లో ఏర్పాటు చేశారు. అనంతరం 1929లో విశాఖకు తరలించారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో కొద్దికాలం వాల్తేరు నుంచి గుంటూరుకు ఏయూను మార్చారు. 1946లో తిరిగి వాల్తేరుకు మార్పు చేయడం, శాస్వతంగా ఇక్కడే వర్సిటీ నిర్వహణ జరపడం సాధ్యపడింది.

ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ఆఫ్ ఆర్ట్సును 1931 జూలై 1వ తేదీన ప్రారంభించారు. తొలుత కేవలం తెలుగు సాహిత్యం, చరిత్ర, ఆర్థిక శాస్త్రం, పాలిటిక్స్ సబ్జెక్టులుగా ప్రారంభమైంది. తరువాతి సంవత్సరం జైపూర్ సంస్థానాధీశు లు జెవిడి విక్రమ్ దేవ్ వర్మ సహకారంతో కాలేజ్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీని ప్రారంభించారు. తొలుత భౌతికశాస్త్రం, రసాయన శాస్త్ర హానస్స్ కోర్సులు ఆరంభించడం జరిగంది. నేడు ఆర్ట్స్-కామర్స్, సైన్స్, ఫార్మశీ, న్యాయ, ఇంజనీరింగ్, మహిళా ఇంజనీరింగ్, ఐఏఎస్ఇ కళాశాలలతో దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా దూసుకుపోతోంది.

వర్సిటీ తొలినాళ్లలో బలమైన పునాదు లను వేయడంలో ఆచార్య టి.ఆర్ శేషాద్రి, డాక్టర్ ఎస్.సూరి భగవంతం, ఆచార్య హిరేన్ ముఖర్జీ, ఆచార్య హుమయూన్ కబీర్, డాక్టర్ వి.కె.ఆర్.వి రావు, వంటి వారెందరో వర్సిటీలో పనిచేసే దిశగా కట్టమంచి రామలింగారెడ్డి చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను అందించాయి. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి రామన్ ఏయూ పూర్వవిద్యార్థి. భౌతిక శాస్త్రంలో విశిష్ట పరిశోధనలు జరపడంలో ఆయన కృషి నిరుపమా నం. ప్రపంచ గణాంక శాస్త్ర నిపుణుడు ఆచార్య సి.ఎస్ రావు ఏయూ పూర్వవిద్యార్థే.

తరువాతి కాలంలో వచ్చిన ఉపకులపతులు ఆచార్య వి.ఎస్ క్రిష్ణ, ఎల్.బుల్లయ్య , ఆచార్య మద్ది గోపాల కృష్ణారెడ్డి వంటి వారెందరో వర్సిటీ అభివృద్ధికి విశేష కృషిచేశారు. నాణ్యత ప్రమాణాలను నిలుపుకుంటూ అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా లక్షలాది మంది మేధావులను, దేశానికి అవసరమైన విలువైన మానవ వనరులను అందించే కార్యక్రమాన్ని ఏయూ సమర్ధవంతంగా దశాబ్దాలుగా నిర్వర్తిస్తోంది.

విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన నాక్ గుర్తింపును ఏ గ్రేడ్‌ను నిలుపుకుంటూ వస్తోంది. విశ్వవిద్యాలయం ప్రస్తుతం 313 కుపైగా కోర్సులను అందిస్తోంది. దూరవిద్య కేంద్రం సైతం లక్షలాది మందికి విద్యను చేరువ చేస్తోంది.

విశ్వవిద్యాలయం నగరం మధ్యంలో సువిశాలమైన 422 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిలో 121 భవనాలు పరిపాలన, బోధన, పరిశోధనలకు ఉపయుక్తంగా నిలుస్తున్నాయి. విద్యార్థులకోసం ప్రత్యేకంగా 23 హాస్టల్స్‌లో ఉండగా వీటిలో 10 హాస్టల్స్ కేవలం విద్యార్థినులకు నిర్మించారు. అదనంగా పలు హాస్టళ్లనుసైతం నిర్మిస్తున్నారు. వీరితో పాటు వందలాది మంది విదేశీ విద్యార్థులు సైతం వర్సిటీలో ఉన్నత విద్యను అభ్యశించడానికి వస్తున్నారు. వీరికోసం ప్రత్యేకంగా మూడు హాస్టల్స్‌ను నిర్మించారు.

ఆంధ్రవిశ్వవిద్యా లయం ప్రతిష్టాత్మక మైన జాతీయ సైన్స్ కాంగ్రేస్‌ను 2008లో నిర్వహించింది. నాటి భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దీనిని ప్రారంభించి ఏయూను 'మేగ్నిఫీషియంట్ యూనివర్సిటీగా' అభివర్ణించారు.



ఆంధ్రవిశ్వవిద్యా లయం ప్రగతి పథం లో దూసుకుపోతోంది. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి దార్శనిక నిర్ణయాలు, చొరవతో వర్సిటీ బోధన, పరిశోధన రంగాలలో గణనీయ మైన ప్రగతి ని సాధిస్తోంది. విద్యార్థి కేంద్రం గా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయి. నాస్కామ్ తో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, రూసా 2లో భాగంగా ఏర్పాటైన ఇంటర్నేష నల్ ఎంబిఏ కోర్సు, ఫుడ్ టెస్టింగ్, జెనిటిక్, ఫార్మశీ ప్రయోగ శాలలు, ఐపిఆర్ చెయిర్ ఏర్పాటు, చెయిర్ ప్రొఫెసర్‌లు, ఇంక్యుబేషన్ సెంటర్‌లు వర్సిటీని మరింత ఉన్నతంగా నిలుపుతు న్నాయి. మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులకు ప్రత్యేక హాస్టల్ నిర్మాణం పూర్తిచేసుకుంటోంది. శతాబ్దానికి ఉత్సా హంగా పరుగులు తీస్తున్న ఏయూ రానున్న కాలంలో రాష్ట్రంలో, దేశంలో అత్యుత్తమ విద్యా కేంద్రంగా తన ప్రతిభను చాటనుంది.

# ఎడ్యూమూన్ విలువ రూ.3కోట్లు

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** 15 వేలకు పైగా స్టూడెంట్ కమ్యూ నిటీ ని కలిగి ఉన్న ఎడ్యుకేషన్ స్టార్టప్ నకు రూ.3వేల కోట్ల విలువ కలది గా గుర్తించడం అభినందిం చదగ్గ విషయమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కొనియా డారు. ఈ ఎడ్యుకేషన్ స్టార్టప్‌నకు ఏయూ విద్యార్థులు పొన్నాడ మహీ ధర్, కాపుగంటి ప్రభు వికాస్ కొ ఫౌండర్స్‌గా వ్యవ హరిస్తున్నారు. వీరు ఎడ్యూమూన్ స్టార్టప్ గురించి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డికి వివరించారు. ఎడ్యూ మూన్‌లో వివి ధ రకాల కోర్సులు, వర్క్ షాప్‌లు, లైవ్ సెషన్లు, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు, ఉపాధి కల్పనకు అవ సరమైన ఇంటర్న్‌షిప్స్ అందిస్తు న్నారు. ప్రతి విద్యార్థికి ఉపయోగ పడే ఈ ఎడ్యూ మూన్ స్టూడెంట్ క్లబ్స్ దేశంలో ప్రతి కాలేజికి వెళ్లి, అతిపెద్ద స్టూడెం ట్ కమ్యూనిటీగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నారు. ఆంధ్రయూనివ ర్సిటీలో ఎ-హబ్‌లో ఎడ్యూమూన్ స్టార్ట్అప్, ఇంక్యూ బేషన్ పొందుతున్నారు. స్టార్ట్అప్ టెక్నాలజీ, పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్.టి.పి.ఐ) గత ఏడాది నవం బర్ నుండి 2022 జనవరి వరకూ చునౌత్ -2.0 పేరుతో నిర్వ హించిన పోటీల్లో దేశవ్యాప్తంగా మూడు వేల స్టార్టప్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 70 స్టార్టప్‌లు మాత్రమే మూడు దశలు దాటుకొని సీడ్ ఫండింగ్ రౌండ్‌కు ఎంపిక కాగా అందులో ఎడ్యూ మూన్ రూ.3కోట్లు విలువ చేసే కంపెనీగా ఆవిర్భవిస్తుందని ప్రక టించారు. దీంతో యూకేకు చెందిన పోంటక్ సంస్థ ఈ స్టార్టప్‌లో రూ.20లక్షలు పెట్టుబడి పెట్టేం దుకు ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో ఏయూ ఇంక్యూ బేషన్ సీఈఓ రవి ఈశ్వర రావు, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, ఎడ్యూమూన్ వ్యవస్థాపకు లను అభినందించారు.

## ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

# చైర్మన్‌గా డాక్టర్ కేసరి అప్పారావు



ఏయూ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా డాక్టర్ కేసరి అప్పారావు నియమితులయ్యారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో అప్పారావును అభినం దించారు. బాలల చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, రాష్ట్రాన్ని బాలల స్నేహపూర్వక రాష్ట్రంగా తీర్చి దిద్యాదలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏయూ ఎస్.డి.ఇ. డైరెక్టర్ కె. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అష్టవక్రాసనంతో గిన్నీస్ వరల్డ్ రికార్డు





**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** చిత్తూరు జిల్లా, సదుం మండలం, నడిగడ్డ గ్రామానికి చెందిన డాక్టర్ మేజారి మల్లికార్జున, ఎంఏ, పీహెచ్ డీ (ఎకనామిక్స్) యోగాలో గిన్నీస్ రికార్డు నెలకొల్పాడు. డాక్టర్ మేజారి మల్లికార్జున ప్రస్తుతం విశాఖపట్నం జిల్లా భీమిలిలోని అకాడెమీ ఆఫ్ యోగ కాన్సియస్నెస్ (ఆంధ్ర విశ్వవిద్యాలం అనుబంధ సంస్థ) సంస్థలో పీజీ డిప్లొమా చేస్తు న్నారు. అతనిది వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు వ్యవసా యం మీదనే ఆధారపడి జీవిస్తు న్నారు. అతని పాఠశాల విద్యాభ్యా సం చిత్తూరు జిల్లా జవహర్ నవోదయ విద్యాలయలో జరిగింది. తర్వాత పుట్టపర్తి లోని శ్రీ సత్య సాయి విశ్వవిద్యాలయంలో బిఏ, ఎంఏ ఏకనమిక్స్ చేసి 2020 లో ఎకనామిక్స్ లో పీ హెచ్ డీ కూడా పొందారు. అతను అష్టవక్రాసనం అనే క్లిష్టమైన యోగసనాన్ని నాలుగు నిమిషాల ఒక సెకను పాటూ వేసి ప్రపంచంలోనే ఆ ఆసనాన్ని ఎక్కువ సేపు వేసిన వ్యక్తిగా గిన్నీస్ వరల్డ్ రికార్డ్ వారి నుండి గుర్తింపు పొందారు. అతను ఈ రికార్డు సాధించడానికి తమ యోగా గురువుల ప్రోత్సాహం చాలా ఉందని, ముఖ్యంగా అకాడెమీ ఆఫ్ యోగా కాన్సియస్నెస్, ఆంధ్ర విశ్వవిద్యాలయం గురువులు ప్రొఫెసర్ భాను కుమార్ గారు, డాక్టర్ శ్రీ కృష్ణ గారు, శ్రీ అప్పలనాయుడు గారు, గురూజీ వెంకట రమణ గారి మార్గదర్శం, ప్రోత్సాహం చాలా ఉపయోగ పడిందని చెప్పారు. యోగా సాధన మన దైనందిన జీవితాన్ని ప్రశాంతంగా, ఆనందదాయకం గా మారుస్తుందని, మన రోజువారీ పనులు కూడా చాలా మరింత సమర్థవంతంగా చేసుకోవడానికి చాలా దోహద పడు తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అతను కొన్ని పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూ ఉండగా, ఆ పరీక్షలకు కూడా యోగా చాలా ఉపయోగపడుతుందనే అభిప్రాయంతో 2021 నవంబర్ లో పీజీ డిప్లొమా కోర్స్ లో చేరారు. అప్పటి నుండి గిన్నీస్ రికార్డ్ కోసం శ్రమిస్తూ ఫిబ్రవరి 14, 2022న తమ యోగ గురువుల సమక్షంలో అష్టవక్రాసనం 4 నిమిషాల ఒక సేకను పాటూ వేసి వీడియోను రికార్డు చేసి లండన్ లోని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపగా వారు దానిని సమీక్షించి కొత్త రికార్డుగా గుర్తిస్తూ డాక్టర్ మేజారి మల్లికార్జునకు ప్రశంసా పత్రాన్ని పంపారు. గతంలో తమిళనాడు కి చెందిన వ్యక్తి పేరుతో 3 నిమిషాల 26 సెకన్ల టైమింగ్ తో ఉన్న రికార్డు ని అధిగమించి సరికొత్త రికార్డు నెలకొల్పిన మల్లికార్జున ను శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ %ూంఎ+ఙ% ప్రసాద్ రెడ్డి గారు విశ్వవిద్యాలయం ఉపకులపతి గారి కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు ప్రొఫెసర్ భాను కుమార్, డాక్టర్ శ్రీ కృష్ణ కూడా పాల్గొన్నారు..

# ఈ వారం డాక్టరేట్లు

## విద్యా విభాగంలో శ్రీకళకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం విద్యా విభాగం పరిశోధకురాలు మారి శెట్టి శ్రీకళకు వర్సిటీ డాక్టరేట్ లభించిం ది. విభాగ ఆచార్యులు డి.నాగరాజ కుమారి పర్యవేక్షణ లో 'తూర్పు గోదావరి జిల్లాలోని పాఠశా లల్లో తొమ్మిదో తరగతి చదువుతన్న విద్యార్థులు అభ్యసన అలవాట్లకు, పరీక్షల ఆందోళనకు మధ్య సంబంధం' అనే అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా శ్రీకళను విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు అభినందించారు.

తనపరిశోధనలో భాగంగా 50 పాఠశాలల్లో రెండు వేల విద్యార్థులను అధ్యయనం చేశారు. దీనిలో భాగంగా ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పిల్లల్లో ఆందోళన స్థాయి అధికంగా ఉన్నట్లు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యమస్థాయిలో ఉన్నట్లు, ఆదివాసీ ప్రాంతాల పిల్లల్లో ఆందోళన స్థాయిలు తక్కువగా ఉన్నట్లు పరిశోధనలో తేలింది. గ్రంధాలయాల వినియోగం అత్యల్పంగా ఉండటం, పాఠ్యపుస్తకాన్ని కూలంకషంగా అధ్యయనం చేయడం తగ్గిపోతోంది. ప్రైవేటు పాఠశాలల్లో ఇతర మెటీరియల్స్‌పై ఆధారపడుతున్నట్లు తన పరిశోధనలో గుర్తించానని శ్రీకళ పేర్కొన్నారు.

## న్యాయశాస్త్రంలో వరప్రసాద్‌కు వర్సిటీ డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం న్యాయ విభాగం పరిశోధకులు దేవి వరప్రసాద్ రోమా లకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు కె.సీతా మాణిక్యం పర్యవేక్షణలో 'సైబర్ దాడుల ఫలితం గా దేశాల మధ్య ఏర్పడే యుద్ధ పరిణామాల సమయంలో అంతర్జాతీయ చట్టాల అమలు పరిస్థితులు' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను దేవి వర ప్రసాద్ గురువారం స్వీకరించారు. ఈ సందర్భం ఆధారంగా దాని తీవ్రత, ప్రభావాల గుర్తించిన తరువాత మాత్రమే దానిని సైబర్ దాడిగా పరిగణించాలని సూచిం చారు. సైబర్ దాడి స్థాయి లోకి రాకుండా కేవలం సైబర్ నేరంగా పరిగణిస్తే అంతర్జాతీయ ప్రమా ణాలను అనుసరిస్తూ దేశాన్ని, సమాచా రాన్ని పరిరక్షిం చుకునే విధానా లను తన పరిశోధనలో వివరించారు.

# సోషల్ మీడియా ఎథిక్స్‌ను వ్యాప్తి చేయాల్సిన అవసరం ఉంది



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** హైదరాబాద్ యుఎస్ కాన్సులేట్ యాక్టింగ్ పబ్లిక్ అఫైర్స్ ఆఫీసర్ ఫ్రాంకీ స్టర్మ్ యువతలో సోషల్ మీడియా ఎథిక్స్ వ్యాప్తి చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందని హైదరాబాద్ యుఎస్ కాన్సులేట్ యాక్టింగ్ పబ్లిక్ అఫైర్స్ ఆఫీసర్ ఫ్రాంకీ సర్మ్ అన్నారు . శుక్రవారం ఏయూలో ఉన్న అమెరికల్ కార్నర్లో డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అధ్యాప కులు , విద్యార్థులతో ఆయన ఇంట రాక్ట్ అయ్యారు . నిష్పక్షపాత వార్తలుచాలా అరుదు అని నొక్కి చెప్పిన ఆయన ద్వేషంతో కూడిన ధ్రువణత దవానంలా వ్యాపిస్తోందని తెలిపారు .21 వ శతాబ్దపు మీడియా పోల రైజే షన్ . సాంప్రదాయ మీడియాతో సోష ల్ మీడియా అనుబంధం యొక్క ఆవిర్భావం పై ఆయన తెలియజేసారు. ఈసందర్భంగా డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్, మనోజ్, అఖిల రచించిన బాలల కల్పన కృష్ణవీతం పుస్తకాన్ని ఫ్రాంకీ విడుదల చేశారు. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి ఆచార్య డివిఆర్ మూర్తి, డాక్టర్ రవి.వి. స్సెంట్ , డాక్టర్ లక్ష్మయ్య , తాడి విదుర ప్రశంసించారు.

# యువత రక్తదానం చేసేందుకు ముందుండాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి





**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** యువత రక్తధానం చేసేందుకు ముందుండాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. మంగళవారం ఏయూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంభేద్కర్ న్యాయకళాశాల నందు ఏర్పాటు చేసిన రక్తధాన కార్యక్రమంకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రక్తధానం ప్రాణధానంతో సమానమని కనుక యువత నిరంతరం ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయలక్ష్మి, పాలకమండలి సభ్యులు ఆచార్య టి. శోభశ్రీ, డీన్లు ఆచార్య ఎన్. సత్య నారాయణ, ఆచార్య టి. షారోన్ రాజు, ఆచార్య ఎన్.ఎ.డి. పాల్ తదితరులు పాల్గొన్నారు.

# టార్చ్ బేరర్స్ ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం స్థాపిం చి త్వరలో వందేళ్ళు పూర్తి చేసుకుం టున్న సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఏప్రిల్ 29న తన ఛాంబర్‌లో టార్చ్ బేరర్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. వందేళ్లలో ఆంధ్రా యూనివర్శిటి అద్భుత ప్రగతిపై పుస్త కం రూపొందించ నున్నామని సాఫ్ట్ స్కిల్స్ ఫ్యాకల్టీ, కంటెంట్ డెవలపర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ పేర్కొన్నారు .

# బంగారు పతకానికి నిధి సమర్పణ



ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆధ్రవిశ్వవిద్యా లయం సివిల్ ఇంజనీ రింగ్ విభాగంలో ఆచా ర్య పి.ఎస్.ఎన్ రాజు పేరుతో బంగారు పతకా న్ని ఏర్పాటు చేశారు. ఆచార్య పి.ఎస్.ఎన్ రాజు వద్ద పిహెచ్‌డి చేసిన డాక్టర్ సౌజన్య వాణి తన గురువు పేరుతో ఈ పతకాన్ని ఏర్పాటు చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రతిభ కనబరచిన విద్యార్థికి బంగారు పతకాన్ని అందించాలని కోరుతూ ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌కు రూ 3 లక్షలు డి.డిని అందజేశారు.

# సమష్టి కృషితో అభివృద్ధికి బాటలు

**ఏయూ న్యూస్, ఏప్రిల్:** ఆంధ్రా యూనివర్సిటీ బోధన, బోధనేతర ఉద్యోగుల సమష్టి కృషితో అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి వెల్లడించారు. ఏయూ 97వ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 26న ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా సెంట్రల్ ఎడ్మినిస్ట్రేషన్ కార్యాయలం(సీఈఓ) ఎదుట ఉన్న సర్ కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ వర్గాల సమష్టి కృషితో ఏయూ అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జాతీయ సా&థయిలో అగ్రభాగాన నిలపాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. జాతీయ సా&థయిలో టాపఎ -10 విద్యా సంస్థల్లో ఏయూ ఒక్కటిగా నిలవాలని ఇప్పటికే ఆయన పలు సమావేశాల్లో చెప్పారన్నారు. ఆయన ఆకాంక్షకు అనుగుణంగా యూనివర్సిటీని అగ్రభాగాన నిలిపేందుకు సమష్టిగా ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు.

**అన్నింటా అగ్రభాగాన ....**

ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని తొలి నాళ్లలో పూర్వ ఆచార్యులు అన్నింటా అగ్రభాగాన నిలిపారని వీసీ ప్రసాదరెడ్డి కొనియాడారు. వర్సిటీ వ్యవస్థాపకడు సర్ కట్టమంచి రామలింగారెడ్డితో పాటు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, డాక్టర్ వీఎస్ కృష్ణ వంటి ఎంతో మంది మేధావులు అర్ధదశా బ్దం పాటు ఆంధ్ర విశ్వవిద్యా లయం ఖ్యాతిని జాతీయ స్థాయిలో రెపరెప లాడించా రన్నారు. దేశానికి ఉన్నత విద్యా ఫలాలు అందించడంతో పాటు స్వతంత్ర భారతావనికి మేధా శక్తిని అందించడంలో ఆంధ్ర విశ్వవిద్యాయలం ప్రత్యేక పాత్ర వహించిందన్నారు. వారి స్ఫూర్తితో వర్సిటీని జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలిపేందుకు బాటలు వేస్తా మన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక కార్యక్రమాలు ఏయూలో జరుగుతున్నాయన్న ఆయన వచ్చే జూన్ నుండి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మాకర్ , సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరావు, ఏయూ కాలేజి ఆఫ్ ఇంజి నీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. శ్రీని వాసరావు, లా కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య విజ యలక్ష్మి, ఏయూ స్టూడెంట్ అఫైర్ డీన్ ఆచార్య ఎన్. విజయ మోహన్, ఏయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య విశ్వేశ్వరరావు, సీడీసీ డీన్ ఆచార్య సత్య నారా యణ, డాక్టర్ వీఎస్ కృష్ణ లైబ్రేరియన్ ఆచార్య వెంకటేశ్వర్లు, ఏయూ ఈసీ మెంబర్లు ఆచార్య టి. శోభశ్రీ, డాక్టర్ కృష్ణమంజరి పవార్, ఆచార్య షారోన్ రాజు, ఆచార్య ఎన్ఏడీ పాల్, ఏయూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు కట్టమంచి




ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు కట్టమంచి రామలింగారెడ్డి అని ఏయూ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ అండ్ పోలిటిక్స్ విభాగం హెడ్ డాక్టర్ పేటేటి ప్రేమానందం అన్నారు. ఏప్రిల్ 26న ఏయూ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టమంచి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.

## విజ్ఞాన శిఖరం ఆంధ్ర విశ్వవిద్యాలం



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒక విజ్ఞాన శిఖరమని ఏయూ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్ అన్నారు. ఏప్రిల్ 26న ఏయూ వ్యాయామ విద్యా విభాగంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం 97వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ఏయూ తొలి ఉపకులపతి సర్ కట్టమంచి రామలింగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ కట్టమంచి రామలింగారెడ్డికి ఎవరు సరి లేరన్నారు. ఆయన వర్సిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడిగా కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదివిన అనేక మంది మేధావులుగాను, ప్రజా ప్రతినిధులు గాను, వ్యాపార వేత్తలుగాను సైంటిస్టులగాను ప్రతిభ సాధించారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఏయూ స్టూడెంట్ అఫైర్ డీన్ ఆచార్య ఎన్. విజయమోహన్ సిబ్బంది, డాక్టర్ వాసుదేవరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏయూ సోషల్ వర్క్ విభాగంలో




ఏయూ సోషల్ వర్క్ విభాగంలో ఏయూ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ వ్యవస్థాపకుడు, తొలి ఉపకులపతి సర్ సీఆర్ రెడ్డి, ఏయూ ఏంబ్లవమ్‌కు ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత పూలదండ వేపి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్, ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య శోభశ్రీ, ఈసీ మెంబర్ కృష్ణమంజరి పవార్, సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో



ఆంధ్ర విశ్వవిద్యాయంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఏయూ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగం హెడ్ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి పాల్గొని కట్టమంచి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం విభాగం సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో యశ్వంత్‌కు సిల్వర్ మెడల్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రా యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ 59 కేజీల విభాగంలో కె. యశ్వంత్ సిల్వర్‌మెడల్ సాధించారు. ఈయన రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్(పురుషుల) పోటీల్లో ఈ మెడల్ సాధించారు. అదే విధంగా వల్లూరి సరసింహనాయుడు బెంగళూర్ జనా గూగుల్ క్యాంపస్‌లో జరిగిన ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరిరువురిని ఏప్రిల్ 30న ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అభినందించారు. వ్యాయామ విద్యా విభాగంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయ మోహన్, ఏయూ పూర్వ ఆచార్యులు సూర్యనారాయణ, డాక్టర్ ఎల్‌బి కళాశాల హెచ్‌ఓండి డాక్టర్ వై. శ్రీనివాసరావు, కోచ్ ఇ.వి.వి శివకుమార్ తదిరతరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియాకు ఎంపికైన కరాటే జట్టు

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ కరాటే పోటీల్లో ఏయూ నుండి ఐదుగురు క్రీడాకారినులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ సాధించిన నేపథ్యంలో ఆలిండియా ఖేలో ఇండియా పోటీలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ పోటీలు ఏప్రిల్ 30 నుండి మే 2 వరకూ బెంగళూరులో జరగనున్నట్లు ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి తెలిపారు. ఖేలో ఇండియా పోటీల్లో కూడా అత్యంత ప్రతిభ కనబరచి విజేతలుగా నిలవాలని పల్లవి ఆకాంక్షించారు. అనంతరం క్రాడాకారులను అభినందించారు. అలాగే ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయ మోహన్, ఏయూ సిబ్బంది క్రీడాకారులను అభినందించారు.



## ఎంపీఈడీ సీనియర్ విద్యార్థులకు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ ఎంపిఇడి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పైనల్ ఎగ్జామినేషన్స్, ప్రాక్టికల్స్ ఏప్రిల్ 29తో పూర్తయ్యాయి. ఈసందర్భంగా క్యాంపస్ పలు విభాగాలు లో నిర్వ హించిన విభాగాల క్రికెట్ పోటీల్లో ఐదు సార్లు విజేతలుగా నిల్చిన ఈ క్రికెట్ జట్టును ఎ ఎంపిఇడి విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, ఏయూ ఇసి మెంబర్ జేమ్స్ స్టీఫెన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్ విజయమోహన్, ఎంపిఇడి విద్యార్థులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422